క్లుప్తంగా

వలంటీర్ల సంబరాలు



దొర్నిపాడు సచివాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న వలంటీర్లు

దొర్నిపాడు: మండలంలోని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రామ వలంటీర్లు రామనాథ్‌రెడ్డి, పుల్లయ్య తదితరులు విధుల్లో నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం సంబరాలు చేసుకున్నారు. ఆయా సచివాలయాల్లో ప్రత్యేకంగా జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. తామకు మంచి అవకాశం కల్పించిన సీఎం జగనన్న కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

రుద్రవరం: స్థానిక భాస్కర నందీశ్వస్వామి ఆలయ అర్చకుడు రాధక్రిష్ణ (58) అనారోగ్యంతో మంగళవారం తెల్లవారు జామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పుట్టాలమ్మ క్షేత్రం ఈఓ సాయిచంద్రారెడ్డి అక్కడికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియ నిమిత్తం ఆయన మృతుడి భార్యచేతికి రూ.15వేల నగదును సాయంగా అందజేశారు.

భక్తిశ్రద్ధలతో అష్టాదళ పాద పద్మారాధన సేవ



అష్టాదళ పాద పద్మారాధన సేవలో అమ్మవారు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని గాంధీచౌక్‌లో వెలసిన శ్రీకాళికాంబా చంద్రశేఖర దేవస్థానంలో అధిక శ్రావణమాసం పురస్కరించుకొని చివరి మంగళవారం అమ్మవారికి అష్టాదళ పాద పద్మారాధన సేవ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారి మూలవిరాట్‌కు సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, వివిధ రకాల పండ్ల రసాలు, నిమ్మ రసంచే ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. 108 వెండి పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి చీర, ఒడి బియ్యం సమర్పించి మహామంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మీనారాయణ, అర్చకులు రాఘవేంద్రాచారి, సుబ్బాచారి, ఆరవేటి వాసు పాల్గొన్నారు.

చెస్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు



చెస్ పోటీలను ప్రారంభిస్తున్న రవికృష్ణ

నంద్యాల(న్యూటౌన్): ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు 13 సంవత్సరాల్లోపు ఓపెన్ బాలికల నంద్యాల జిల్లా జట్టు క్రీడాకారులను మంగళవారం ఎంపిక చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు రవికృష్ణ, చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ నిర్వహణలో నెరవాటి ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఆవరణలో పోటీలు నిర్వహించారు. పోటీలను కృష్ణసాయిరోహిత్, డాక్టర్ రవికృష్ణ ప్రారంభించారు. పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి 100మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నంద్యాల ప్రణాళి, ఆర్బిటర్లు ఇమామ్, రాజాచక్రవర్తి, క్రీడాకారుల తల్లిదండ్రులు, శిక్షకులు పాల్గొన్నారు.

'నా భూమి - నా దేశం' మహోన్నతం



శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే గంగుల

ఆళ్లగడ్డ: జన్మనిచ్చిన నేల తల్లిని, స్వేచ్ఛగా జీవించేందుకు అవకాశం కల్పించిన దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన 'నా భూమి - నా దేశం' కార్యక్రమం ఎంతో మహోన్నతమైందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో ఆజాదీకా అమృత్ మహోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం నా భూమి - నా దేశం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. మొదట జాతిపిత మహాత్మాగాంధీ, నేతాజీ ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతావిష్కరణ చేసి పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కలు నాటి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, వైస్ చైర్మన్ నాయబ్‌రసూల్, సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి ఉన్నారు.



కలెక్టర్ కార్యాలయం వద్ద జెండావందనం చేస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్



ఎస్పీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు



కోర్టు ఆవరణలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న జడ్జి వాసు



జెండాకు వందనం చేస్తున్న జిల్లా వైద్యాధికారి వెంకటరమణ



చాబోలు గ్రామంలో జెండా వందనం చేస్తున్న దృశ్యం



సీపీఐ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు



దివ్యాంగుల కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షుడు రవికృష్ణ



గోస్పాడు ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ, అధికారులు

వాడవాడలా జెండా వందనం

- ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నంద్యాల/అర్బన్/సిటీ/సెంట్రల్/టౌన్/న్యూటౌన్/బొమ్మలసత్రం/వ్యవసాయం/గోస్పాడు: 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జెండా ఆవిష్కరణ అనంతరం పలు పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు, స్వాతంత్ర్య సమరయోధుల వేశధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం

ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, కమిషనర్ రవిచంద్రారెడ్డిలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

- నంద్యాల సర్వజన ఆసుపత్రిలో సూరింటెండెంట్ డాక్టర్ వరప్రసాదరావు జెండాను ఎగురవేశారు.



మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపల్ ఆనందకుమార్‌ల ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు.

- జిల్లా మలేరియా అధికారి కార్యాలయంలో జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.
- నూనెపల్లెలోని జీవనియంత్రణ ప్రయోగశాల వద్ద జిల్లా వ్యవసాయశాఖాధికారి మోహనరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.
- బీఎస్‌ఎన్‌ఎల్ క్వార్టర్స్‌లోని జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయ ఆవరణలో జిల్లా ఉద్యానశాఖాధికారి నాగరాజు, సూక్ష్మనీటి సేద్య జిల్లా పథక సంచాలకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో జాండా వందనం నిర్వహించారు.
- కేసీ కాలువ ఈఈ కార్యాలయం వద్ద కార్యనిర్వాహక ఇంజనీరు తిరుమలేశ్వరరెడ్డి మువ్వన్నెల జెండాను ఎగరేశారు.
- జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణలో జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి వెంకటసుబ్బారెడ్డి పతాకావిష్కరణ చేశారు.
- మహానంది రోడ్డులోని ఎఫ్‌డీవో కార్యాలయ ప్రాంగణంలో మత్స్యశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు.
- టెక్కెలోని మార్కెట్‌యార్డులో చైర్మన్ మహేశ్వరరెడ్డి జెండాను ఆవిష్కరించారు. డీఏటీఎంఓ అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.
- ఆర్ఏఆర్ఎస్ ప్రాంగణంలో ఆర్ఏఆర్ఎస్ సహ సంచాలకులు వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించి హాజరైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.
- బొమ్మలసత్రంలోని డ్వామా కార్యాలయ ఆవరణలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.
- కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి చింతల మోహన్‌రావు, పట్టణ అధ్యక్షుడు చింతలయ్య, నాయకులు ఊకొట్టువాసు, ఎస్‌వైడీ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు.
- స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలలయంలో ఎంపీడీఓ సుగుణ శ్రీ స్వాతంత్రదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అదే విధంగా పలు పాఠశాలలు, సచివాలయాల్లో జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఈఈ రమణారెడ్డి, డీఈ అంథోనిరాజు, జేఈలు రవికుమార్‌లు పాల్గొని జెండాను ఆవిష్కరించారు.
- గోస్పాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఆర్థర్‌సైమాన్, ఉప మండలాధ్యక్షుడు రాజు, ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి తహసీల్దార్ విజయశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రారావు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ మల్లికార్జున జెండాను ఆవిష్కరించారు.

మురిసిన మువ్వన్నెల జెండా

ఆళ్లగడ్డ : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం నియోజవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

దేశ ఖ్యాతిని చాటి చెప్పాలి

దేశఖాతిని చాటేలా భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తివర్ణ పతాకాన్ని ఎగురవేసి సందేశమిచ్చారు. అనంతరం స్వాతంత్ర ఉద్యమ కారుడు దివంగత నాగిరెడ్డి భార్య కోటేశ్వరమ్మను సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయం ఆవరణలో డీఎస్పీ వెంకట్రామయ్య, పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ రమేష్‌బాబు, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ హరినాథరావు జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు.

శిరివెళ్ల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నాయక్ వసీం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ మొయిద్దీన్, పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రబాబునాయుడు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచు సాలమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలలు, కళాశాలల్లో హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్లు జెండా వందనం చేశారు. కార్యక్రమాలలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ సురేష్, ఉప సర్పంచు ప్రతాపరెడ్డి, ఈఓ ఆర్డీ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దొర్నిపాడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, తహసీల్దార్ జయప్రసాద్, దొర్నిపాడు, గుండుపాపల సొసైటీల్లో చైర్మన్లు భూమా చెంచిరెడి, బాలవెంకటరెడ్డి, ఎస్ఐ తిరుపాల్ ఆయా పాఠశాల్లో హెడ్‌మాస్టర్లు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మోహన్‌నాయుడు, మనోహర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, వాసుడు, వెంకటసుబ్బనాయుడు, సీఈఓలు సుబ్బారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

రుద్రవరం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ బాలస్వామి, జెడ్పీటీసీ మాధవి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రవీంద్రప్రసాద్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ శ్రీక్రిష్ణ, అటవీ కార్యాలయం వద్ద రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు జెండాను ఎగురవేశారు. యల్లావత్తుల జెడ్పీ ఉన్నత పాఠశాలలో గతేడాది 10 తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కార్తీక, కుమార విష్ణు, రాఘవ అనే ముగ్గురికి దాత భూమా వీరారెడ్డి ఐదు, నాలుగు, మూడు తులాల సిల్వర్ మెడల్స్, జ్ఞాపికలను అందించారు. అలాగే పెద్ద కంబలూరులో సీపీఎం, రైతు సంఘం నాయకులు భాస్కర్, నరసింహుడు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

ఉయ్యాలవాడ: దేశస్వాతంత్రం కోసం ప్రాణాలరిప్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జెడ్పీటీసీ కసాని పుణ్యలక్ష్మిదేవి, మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సత్యనారాయణ, జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కృష్ణారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బుడ్డాభాగ్యమ్మ, జెడ్పీటీసీ పుణ్య లక్ష్మిదేవిలు జాతీయ జెండా ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సర్పంచ్‌లు, విద్యాకమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు.

బహుమతుల ప్రదానం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022–23 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు లక్ష్మీదేవి, సతీష్‌కుమార్, చైతన్యకుమార్‌రెడ్డిల గ్రామస్తుడు బుడ్డా రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థకంగా ఆయన సతీమణి బుడ్డా సుబ్బలక్ష్మమ్మ రూ. 25వేలు నగదు పురష్కారాలను ప్రదానం చేశారు. అలాగే ఏడవ తరగతిలో ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థులకు విశ్రాంత పంచాయతీరాజ్ ఉద్యోగి మహబూబ్‌బాషా రూ. 5,200 నగదు అందజేశారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

చాగలమర్రి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో షేక్ బాబులాల్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వీరభద్రుడు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభద్రమ్మ, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ రమణయ్య, చాగలమర్రి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తోలసమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పాల్‌రాజారావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 400 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శించారు.



ఆళ్లగడ్డ డీఎస్పీ కార్యాలయంలో గౌరవ వందనం చేస్తున్న దృశ్యం



ఉయ్యాలవాడలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ పుణ్య లక్ష్మిదేవి



శిరివెళ్లలో జెండాను ఎగరవేస్తున్న ఎంపీపీ నాయక్ వసీం



రుద్రవరంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ బాలస్వామి



దొర్నిపాడు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జెండా వందనం



చాగలమర్రిలో జెండా ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబులాల్



చాగలమర్రిలో జెండావందనం చేస్తున్న ఎంపీపీ వీరభద్రుడు, అధికారులు

పకడ్బందీగా పంచాయతీ ఉప ఎన్నికలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ మహబూబ్‌ఖాన్

ఆళ్లగడ్డ: గ్రామ పంచాయతీ ఉప ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీడీఓ మహబూబ్‌ఖాన్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన ఉప ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ ప్రక్రియపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని కోటకందుకూరు సర్పంచ్, లింగందిన్నె 9వ వార్డుకు 19వ తేదీ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందన్నారు. కోటకందుకూరు సర్పంచ్ ఎన్నికకు సంబంధించి 3,240 మంది ఓటర్లు ఉండగా ఇందుకు గాను నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 810 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవలిసి ఉంటుందన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో ఎన్నిక, కౌంటింగ్ ప్రక్రియలు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ తహీర్‌హుస్సేన్, ఎంఈఓలు శోభా వివేకవతి, బాలగంగాధర్ ఉన్నారు.

గిరిజన విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థినులకు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

నంద్యాల(అర్బన్): గిరిజన బాలికల వసతి గృహం విద్యార్థినులకు మంగళవారం గిరిజన ప్రజాసమాఖ్య ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో హైఫ్రీస్ట్స్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సహకారంతో నిర్వహించిన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ నంద్యాల అధ్యక్షులు ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దాదాపు 70 మంది విద్యార్థినులకు పుస్తకాలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాజు నామయక్ మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్న గిరిజనుల కుటుంబాలు బలోపేతమవ్వడం విద్యతోనే సాధ్యమన్నారు. అందుకోసం విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. సమావేశంలో హాస్టల్ వార్డన్ సువర్ణ, సొసైటీ అధ్యక్షులు పవిత్రం మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుమారస్వామికి విశేష పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జున స్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో మంగళవారం సందర్భంగా ఈఓ ఎస్ లవన్న, అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్రపారాయణాలు చేశారు.



కుమారస్వామికి పూజలు నిర్వహిస్తున్న ఈఓ, అర్చకులు

నేషనల్ సైన్స్ ఫేర్‌లో ఏ-గ్రేడ్ మెడల్



డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న జోషిత

నంద్యాల(న్యూటౌన్): గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్ నగరంలో నిర్వహించిన నేషనల్ సైన్స్‌ఫేర్ పోటీల్లో నంద్యాల గురురాజ విద్యార్థిని జోషిత ఏ-గ్రేడ్ మెడల్ సాధించడంతో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ నదిజలాల కాలుష్యాన్ని సహజ పద్ధతిలో శుభ్రపరుచుట అనే అంశంపై సైన్స్ ప్రాజెక్టులో జాతీయ స్థాయిలో ఏగ్రేడ్ సాధించడంతో విద్యార్థికి మెడల్ లభించిందని చెప్పారు.

మణిపూర్ ఘటన దారుణం

చాగలమర్రి: మణిపూర్‌లో జరిగిన ఘటన దారుణమైనదని హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సీహెచ్ఓ రమణమ్మ, సూపర్‌వైజర్ ప్రమీలమ్మ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మండలంలోని ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు నిరసన తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు సీతారాములు, ఎంఎల్‌హెచ్‌పీలు విష్ణుప్రియ, వాణి, చంద్రకళ, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం

నంద్యాల(టౌన్): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాలకొండహాల్ ప్రాంతానికి చెందిన 20 మంది యువకులు నంద్యాల సర్వజన ఆసుపత్రిలో రక్తదానం చేసి దేశభక్తిని చాటుకున్నారు. వారు మాట్లాడుతూ దేశానికి సేవ చేయడంలో యువత తమ వంతు కృషి చేయాలన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసి వినూత్న రీతిలో దేశభక్తిని చాటుకున్న యువకులను, వారిని ప్రోత్సహించిన మల్లికార్జునరెడ్డి, గోకారి తదితరులను ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ డాక్టర్ దివ్య శ్రీ అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అలాగే పట్టణంలోని పద్మావతి నగర్‌లోని డాక్టర్ డీ అలీ పంచకర్మ యోగ చికిత్సాలయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. దాదాపు 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో దేవి ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు

పశువైద్య కేంద్రంలో ఎగరని జాతీయ జెండా

చాగలమర్రి: స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేయడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత. అయితే అందుకు విరుద్ధంగా ముత్యాలపాడు గ్రామంలోని పశు వైద్య అధికారి స్వాతంత్ర్య దినోత్సవం రోజున పశు వైద్య కేంద్రానికి రాకుండా, జాతీయ జెండాను ఎగురవేయకుండా తన నిర్లక్ష్యాన్ని చాటుకున్నాడు. కు దేశం మీద ఎంత భక్తి ఉందో ఈ ఘటనతో అర్థమవుతుంది. ఈ విషయమై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆయనపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.



ముత్యాలపాడు పశు వైద్య కేంద్రం

పోలీసుల సేవలు మరువలేనివి

ఉయ్యాలవాడ : సమాజంలో పోలీసుల సేవల మరువలేనివని మండలాధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ అన్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా మేమున్నామంటూ ముందు పోలీసులు అక్కడికి చేరుకుని వారికి సేవలందిస్తూ కర్తవ్యంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ, ఏఎస్ఐ రామకృష్ణారెడ్డితో పాటు పోలీస్ సిబ్బందికి సొంత నిధులతో కొనుగోలు చేసిన ఒక జత యూనిఫాం దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, నర్సిపల్లె గ్రామ సర్పంచ్ పల్లె గురుప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పోలీసులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ